నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 20, నవంబర్ 2023 పేజీలు: 04

## వరంగల్ పశ్చిమలో
# పద్మవ్యూహం

- ఎక్కడకు వెళ్లినా బ్రహ్మరథం
- మార్పు కోరుకుంటున్న నగర వాసులు
- అమలుకు నోచుకోని హామీలు...
- నిరుద్యోగులను నిరాశపర్చిన టీఎస్‌పీఎస్సీ
- డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక... హన్మకొండ నగరం నీటితో అతలాకుతం..
- భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు అధికార పార్టీపై ఆరోపణలు



వరంగల్, (నేటి ఫోకస్ న్యూస్) -నవంబర్ 20:

**వరంగల్ పశ్చిమ** నియోజకవర్గంలో ఎన్నికల పోరు హెూరాహెూరీగా సాగుతుంది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఎమ్మెల్యే బరిలో నిలిచిన అభ్యర్థుల వాహనాలు పోటాపోటీగా డివిజన్లలో కలియ తిరుగుతూ ప్రచారాలతో హెూరెత్తున్నాయి. ఎవరికి వారే ప్రచారాలను నిర్వహిస్తున్నారు. కాగా మిగతా 2లో..

## అచ్చంపేట నియోజకవర్గంలో
# హస్తం హవా..

- వంశీకృష్ణకు అచ్చంపేట ప్రజల సానుభూతి
- గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచార జోరు
- ఆశీర్వదించి గెలిపించండి
- చారగొండ మండలంలో విస్తృత ప్రచారం చేసిన వంశీకృష్ణ.. 3
- అడుగడుగునా ప్రజల మన్ననలు, ఆశీర్వాదాలు..



## నాగోల్ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి
# భారీ చేరికలు



2వ పేజీలో..

## బీజేపీకి ఓటేస్తే
# బీఆర్ఎస్‌కి వేసినట్లే

- మళ్లీ రౌడీయిజం, కబ్జాలు మొదలవుతాయి
- ఎల్‌బి నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీగౌడ్

హైదారాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 20:

**బీఎన్ రెడ్డి నగర్‌లో** పలు కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ . డివిజన్ ప్రెసిడెంట్ మకుటం సదాశివ ఆధ్వర్యంలో హరిహరపురం కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య నగర్, టీచర్స్ కాలనీ వాసులు సమావేశాలు మిగతా 3లో..



# వరంగల్ పశ్చిమలో పద్మవ్యూహం









(మొదటిపేజీ తరువాయి..)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి నుంచి రావుపద్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం అనే భాస్కర్ బరిలోకి దిగగా, కాంగ్రెస్ పార్టీ నుండి నాయిని రాజేందర్‌రెడ్డి ఎన్నికలబరిలో నిలిచి హెూరాహెూరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ఈ పదేండ్ల కాలంలో తెలంగాణ ప్రజలు కన్న కలలు ఏఒక్కటి నెరవేలేదు. నీళ్లు, నిధులు, ఉపాధి ఉద్యోగాలు హామీలకే పరిమితమైనాయే తప్పా...అధికార బీఆర్ఎస్ పార్టీఏ ఒక్కటి నెరవేర్చలేదు. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంవరంగల్.అంతేకాదు. హన్మకొండ,వరంగల్‌కు విద్యాహబ్‌గా పేరుంది. ఇక్కడి ప్రజలు భిన్నత్వాన్ని కోరుకుంటున్నారు. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఏ కొద్ది వర్షం పడిన ముంపు ప్రాంతాలు, రోడ్లు నీటి మయమయి ప్రజలు ప్రతి యేట ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అలంకార ప్రాయంగా నగరం నడిబొడ్డున నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు నామ్‌కే వాస్తే నిర్మించి వదిలేసిండే తప్పా ఎమ్మెల్యే దాస్యం వనియ్ భాస్కర్ ఎవ్వరికి కూడ డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయలేదు.దీంతో ఆయనపై పశ్చిమ నియోజకవర్గ ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఏ డివిజన్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారానికి వెళ్లిన ప్రజలు నిరసనలు తెలియజేస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇల్లు ఏదీ? దళిత బంధువు, బీసీ బంధువు ఏదీ అని నిలదీస్తున్నారు.మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వినయ్‌భాస్కర్ చేసింది ఏమీలేదని ప్రజలు బాహటంగా ఓట్లు అడిగే నాయకులను నిలదీస్తున్నారు.ఇక కాంగ్రెస్ పార్టీ నుండిఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న నాయిని రాజేందర్‌రెడ్డి గత మూడు పర్యాయాలు టికెట్ ఆశిస్తు ఏదో కుంటి సాకుతో కమిట్ మెంట్ అవుతూ.. ఎన్నికల బరిలో నుండి తప్పుకుంటున్నాడే ఆరోపణలు ఉన్నాయి.దీంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఆయనపై విశ్వాసం సన్నగిల్లింది.సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వనియ్ భాస్కర్‌ను, కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డిని ఇక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ రెండు పార్టీల నాయకులపై ఉన్న వ్యతిరేకతను పరిశీలించి ప్రజలు ఏమి కోరుకుంటున్నారో దానిపై బీజేపీ అభ్యర్థి రావు పద్మారెడ్డి దృష్టి సారించి తనను గెలిపిస్తే నగర ప్రజల మౌలిక అవసరాల్కెన డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, నగర సుందరీకణకు అధిక ప్రాధాన్యత ఇస్తానంటూ ప్రజల ముందుకు వెళ్తుంది రావు పద్మారెడ్డి.కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, స్మార్ట్ సిటీ,హృదయ్, అమృత్ వంటి పథకాలు ఓరుగల్లు అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అందించారని, దానిని ప్రజలకు వివరించకుండ రాష్ట్రం ప్రజలను తప్పుదోపట్టిసుందని రావు పద్మారెడ్డి ప్రజలకు వివరిస్తుంది.తనను గెలిపిస్తే మరిన్ని నిధులు మళ్లించి నగర అభివృద్ధికి బాటలు వేస్తానని ప్రజలకు మాట ఇస్తు సాగుతోంది.గత సంవత్సర కాలంగా రావు పద్మారెడ్డి ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్య కోసం నిత్యం తిరుగుతూనే ఉన్నారు.ఈ క్రమంలో ఈసారి ఆమెపై ప్రజలలో సానుకూలమైన స్పందన వస్తుంది. రావు పద్మారెడ్డి ప్రజల సమస్యలపై స్పందించే తీరు...ఆమె చెప్పె మాటలను ప్రజలు శ్రద్దగా వింటూ స్వాగతిస్తున్నారు. ఆమె ఎక్కడకు వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రావు పద్మారెడ్డి చేపట్టిన ప్రచార సరళి,ప్రజలు చూపిస్తున్న ఆధరణను పరిశీలిస్తే ఈ సారి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నట్లు కనిపిస్తోంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలి అనే దిశగా వ్యూహాత్మకంగా ప్రచార పర్వాన్ని కొనసాగిస్తుంది రావు పద్మారెడ్డి. ఇరు పార్టీల నేతల తప్పిదాలను ఎండగడుతూ రావు పద్మారెడ్డి వ్యూహరచన చేస్తుంది.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రచారాన్ని కొనసాగిస్తున్న రావు పద్మారెడ్డికి ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తుంది.వరంగల్ పశ్చిమలో కమలం వికసించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.



# నాగోల్ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



హైదారాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 20:

**బ్లైండ్స్ కాలనిలో** జైపూరి కాలనీ యువజన సంక్షేమ సంఘం పాలకవర్గం మరియు కాలనీవాసులు టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ప్రోత్సాహంతో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాలు కప్పుకొని అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు మంజులా రెడ్డి, చిరంజీవి, భవాని,రాంబాబు, వజీర్ నవీన్ ,సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేట నియోజకవర్గంలో హస్తం హవా






**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్, నవంబర్ 19:**

అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్, లింగాల, అచ్చంపేట, చారగొండ, వంగూరు, బల్మూరు, పదర, ఉప్పునుంతల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అలుపెరగకుండా మండలాలతో పాటు అన్ని గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. గత కాంగ్రెస్ పార్టీ నుండి మూడు పర్యాయలుగా ఓటమి చవిచూసిన వంశీకృష్ణకు 2023 ఎన్నికల్లో ఈ నెల 30వ. తారీఖున జరుగుతున్న ఓటింగ్ సందర్భంగా స్థానిక నాయకుడిని గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు సానుభూతి చూపిస్తున్నారు. గత పది సంవత్సరాల తెలంగాణ పాలను అన్ని విధాలుగా నెత్తివేయబడ్డామని అందుకు ప్రతికారంగా నియోజకవర్గ ప్రజలు వలసవాది కూలి బిడ్డలని చెప్పుకొని రాజ్యమేలుతున్న గువ్వల బాలరాజులు అచ్చంపేట ప్రాంతం నుండి ధర్నాచేందుకు విహాత్మకంగా, పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఆదివారం చారకొండ మండల పరిధిలోని అగ్రహారం తండా, గైరాన్ తండా గ్రామాలలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తన ముఖ్య నేతలతో విస్తృత ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తూ ఉంచు కృష్ణ మాట్లాడుతూ......అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీముల పేరుతో ప్రజలకు దగ్గరకు పథకాల గురించి క్షుణంగా వివరిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఇస్తూ, ప్రతి మహిళకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా రైతులకు రూ. 15000 ఇస్తూ, వ్యవసాయం చేసుకొని ప్రతి కౌలు రైతులకు రూ. 12000, వరి పంటకు బోనసుగా రూ. 500 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన పెంచరు దారులకు రూ.4000, అదేవిధంగా ఆరోగ్యశ్రీ బీమా ద్వారా రూ. 10 లక్షల ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యా భరోసా కార్డు ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తూ, ప్రతి మండల కేంద్రంలోని తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి స్థలం తో పాటు ఇల్లు కట్టుకోవడానికి రు. 5 లక్షలు ఇస్తూ, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుంది. గృహ జ్యోతి స్కీన్ ద్వారా ప్రతి కుటుంబానికి 2 యూనిట్లు విద్యుతును ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనికి తోడు తదితర పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో సంతోషకం మైన అభివృద్ధి సంక్షేమ పాలన అందిస్తామని ఓటరు మహాశయులకు సూచించడం జరిగింది. 30వ. తేదీన మీ అమూల్య మైన ఓటును చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్త లు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, యువ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బీజేపీకి ఓటేస్తే బీఆర్ఎస్‌కి వేసినట్లే..



(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి కుమ్మక్కు అయ్యారని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. బిజెపికి ఓటేస్తే అది బిఆర్ఎస్ కి వేసినట్లే అన్నారు. అదే జరిగితే ఎల్బీనగర్ మళ్ళీ రౌడీయిజం కబ్జాదారుల చేతుల్లోకి వెళు ుందన్నారు. తల్లి బాగోగులు చూసుకునే కొడుకు లాగా నేను పుట్టిన గడ్డ ఎల్బీనగర్ దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యోగేశ్వర్ రెడ్డి, స్వర్ణ మాధవి, సంజీవరెడ్డి, జలంధర్ రెడ్డి, చిన్నయ్య, వినోద్, యాదయ్య తదితర కాలనీ ప్రెసిడెంట్ మాజీ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



# మీరే నా కుటుంబం..

## సేవ చేసే అవకాశం ఇవ్వండి: మధు యాష్కీ గౌడ్

**హైదారాబాద్, 9నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 20:**

వనస్థలిపురం కార్తీక మాస వనభోజన మహెూత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధు యాష్కీ గౌడ్. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు తగిన ప్రాతినిధ్యం లభించినప్పుడే వారి సమస్యలు వరిష్కరించబడతాయి. మీరందరు నా కుటుంబ సభ్యులు, మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి మీకు సేవ చేసే అవకా శాన్ని నాకు ఇవ్వండి అని కోరారు.





## చెంచు ఓటర్ల సౌలభ్యం కోసం
# 9 పోలింగ్ కేంద్రాలు..

- చెంచుపెంటలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ఉదయ్ కుమార్..







**అమ్రాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 19:**
నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచుపెంటల్లోని చెంచుల ఓటర్ల సౌలభ్యం కోసం 9 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి పౌరుడు ఓటు హక్కును సౌలభ్యంగా సులభంగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలనే నిబంధన మేరకు అమ్రాబాద్, లింగాల మండలాల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో చెంచుపెంటల్లోని ఓటర్ల రవాణా దూరం తగ్గించాలని ఉద్దేశంతో చెంచుపెంటలో అనువైన మౌలిక వసతులు కల్పించి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాంపూర్ పెంట అంగన్వాడి భవనంలో 213/%ూ% పోలింగ్ కేంద్రంలో 46 మంది ఓటర్లు,బౌరాపూర్ పెంట అటవీ శాఖ బేస్ క్యాంప్ 213/%దీ% పోలింగ్ కేంద్రంలో 26 మంది ఓటర్లు, ఈర్లపెంట ప్రైవేటు భవనం 213/పోలింగ్ కేంద్రంలో75 మంది ఓటర్లు,

అగర్లపెంట ప్రైవేటు భవనం213 పోలింగ్ కేంద్రంలో15 మంది ఓటర్లు ,

పుల్లయపల్లి ఫారెస్ట్ బేస్ క్యాంప్

213/ పోలింగ్ కేంద్రంలో 14 మంది ఓటర్లు,

మేడిమల్కల ప్రైవేటు భవనం 213/ పోలింగ్ కేంద్రంలో 45 మంది ఓటర్లు,

సంగడిగుండాల ప్రైవేటు భవనం213/ పోలింగ్ కేంద్రంలో 22 మంది ఓటర్లు,

ఫర్హాబాద్ గేట్ ఫారెస్ట్ బేస్ క్యాంప్225/ పోలింగ్ కేంద్రం లో 10మంది ఓటర్లు,మల్లాపూర్ పెంట 225/ ప్రైవేట్ భవనం పోలింగ్ కేంద్రంలో 36 మంది ఓటర్, మొత్తం9 పోలింగ్ కేంద్రాల్లో 289 మంది ఓటర్లకు కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా ఏర్పాటు చేసిన 9 పోలింగ్ కేంద్రాలకు 11 బ్యాలెట్ యూనిట్లు 11 కంట్రోల్ యూనిట్లు 13 వివి ప్యాట్లను రాజకీయ పార్టీల సమక్షంలో శనివారం జిల్లా ఈవీఎం గోదాం నుండి ర్యాండామైజేషన్ నిర్వహించి అచ్చంపేట రిటర్నింగ్ అధికారి ఆధీనంలోని స్ట్రాంగ్ రూముకు తరలించామని కలెక్టర్ తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో సీసీ కెమెరాలను బిగించడం జరిగిందని, పోలింగ్ ప్రక్రియను గుర్తిస్తాయిలో రికార్డ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఇంటింటా కాంగ్రెస్
# ప్రచార జోరు..

**తొర్రూర్ (నేటి ఫోకస్న్యూస్)-నవంబర్ 19:**
పట్టణ కేంద్రంలోని పదకొండవ వార్డు లో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ఇంటింటా ప్రచారం చేస్తుంది..పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం మాజీ వార్డు మెంబెర్ జంజిరాల మనోహర్ అధ్యక్షతన కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింట ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నవంబర్ 30న జరిగే ఎన్నికలో ఎర్రబెల్లి కి ఓటు వేస్తే పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ప్రమాదం లో పడటం ఖాయం అన్నారు. 1200 వందల మంది విద్యార్థుల బలితనాల ఫలితం గా తెలంగాణ రాష్ట్ర చిద్దిస్తే అలాంటి తాగ్యల తెలంగాణను తాగుబోతుల తెలంగాణ మార్చుడాని బోనాలు బతుకమ్మలు మీకు భోగభాగ్యాలు మాకు అంటూ కల్వకుంట్ల కుటుంబం తొమ్మిది సంవత్సరాలు తెలంగాణ ప్రాంత ప్రజలను దోపిడీ చేసిందని వారి ఎద్దేవా చేశారు.. గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చెయ్యడం ఖాయమన్నారు.మహిళా సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తమ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ఖచ్చితంగా అమలుపరుస్తామని తెలిపారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని వారి యొక్క కార్యకర్తలే లబ్ధి పొందరు అని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చాపల బాబు రెడ్డి, పెదగాని సోమయ్య, మునికుంట్ల నరసయ్య,పల్లె కుమార్,రెడ్డబోయిన రవి, పైండ్ల ఎల్లయ్య, జలగాం అశోక్, యూత్ నాయకులు లొంక రాజు, చింతల వినయ్, పైండ్ల సాయి, రేగొండ ఉపేందర్, ముఖేష్ పాల్గొన్నారు.



## ప్రజల హక్కుల కోసం భరోసా ఇచ్చే
# ప్రభుత్వాలు రావాలి

- ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై నిలదీద్దాం
- ప్రశ్నించే గొంతుకపై ఉపా, ఎన్ఐఏలాను రద్దు చేయాలి
- కుల సంఘాల నేతలతో వాల్ పోస్టర్ విడుదల
- ఉమ్మడి జిల్లా పౌర హక్కుల ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 19:**
ప్రజల హక్కుల కోసం భరోసా ఇచ్చే ప్రభుత్వాలను ఎంచుకోవాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ప్రజా సంఘాల నేతలతో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సందర్భంగా పౌర హక్కుల సంఘం నేత జక్క బాలయ్య మాట్లాడుతూ... ఎన్ఐఏ, ఉపా వంటి కేసుల్లో ప్రశ్నించే గొంతులపై ఎలాంటి పరిస్థితుల్లోనూ తప్పుడు కేసులు నమోదు చెయ్యొద్దు అంటూ, ఈ చట్టాలపై వచ్చే ప్రభుత్వాలు మెనోపెస్టులో ప్రత్యేకంగా పొందుపరచాలన్నారు. నల్లమల్ల ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపట్టొద్దన్నారు. ఆదివాసుల భూములకు వెంటనే చట్టబద్ధత కల్పిస్తూ తక్షణమే పట్టాలు ఇస్తామని ముందుకొచ్చే ప్రభుత్వానికే మన అమూల్యమైన ఓటును వేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం వంటి పార్టీలు ప్రజల ఓటు హక్కును వినియోగించుకోవడానికి వారి గెలుపు కోసం మన దగ్గరికి వస్తున్నారన్నారు. ఉచిత పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్న పార్టీలను నమ్మొద్దని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల మధ్య యుద్ధం మాదిరిగానే కొనసాగుతున్నాయని, ప్రజల సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారన్నా రు. ఆయా పార్టీల గెలుపు కోసం దేనికైనా దిగజారుతారన్నారు. ప్రజల సమస్యలు, ప్రశ్నించే గొంతులపై ముందుకు వచ్చే నాయకులే లేరన్నారు. ఇప్పటికైనా ఉపా, ఎన్ఐఏ వాటిపై వచ్చిన ప్రభుత్వాలు తక్షణమే మెనీపేస్టోలో పొందుపరిచే వారికి మీ యొక్క ఓటును వేయాలని కోరారు. దశాబ్ద పాలనలో విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు, అన్ని రంగాల ప్రజలు అణిచివేతకే గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు, హక్కుల కోసం ఉద్యమించే నాయకులను జైలకే పరిమితం పరిమితం చేస్తూ బెయిలు రాకుండా చూస్తున్నారన్నారు. ప్రజలు గమనించి ప్రజా సమస్యలపై ముందుకు వచ్చే వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదునూరీ లక్ష్మీనారాయణ, తెలంగా ణ నిర్వాసిత వ్యతిరేక వేదిక జిల్లా కన్వీనర్ గోరటి అనిల్, పౌర హక్కుల సంఘం నాయకులు బియ్యాని వెంకటేష్, సత్యం, లక్ష్మీనారాయణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

